## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు



**యాచారం, జూన్ 23, ప్రభాతవార్త** ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు ఆదివారం సిఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో సంవత్సరాలనుంచి హైస్కూల్‌లో పనిచేసినప్పటికి మిగతా ఉపాధ్యాయుల కన్నా తక్కువ హోదా తక్కువ జీతం తీసుకుంటూ నిత్యం అవమానాలు ఎదుర్కొని మానసికంగా ప్రశాంతతను కోల్పోయి న పిఈటిలను మ్యానిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా పిఈటిలను స్కూల్ అసిస్టెంట్ పిడీలుగా పదోన్నతి కల్పించి 25 ఏళ్ల గోసను తీర్చిన తెలంగాణ ప్రభుత్వ రథసారధి సిఎం గారికి వ్యాయామ ఉపాధ్యాయుల తరపున పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ నాయకులు గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, పిడీ, పిఈటీల సంఘం అధ్యక్షుడు బాబయ్య ప్రధాన కార్యదర్శి మహ్మద్ సాబేర్ ఇతర ఉపాధ్యాయ సంఘం నాయకులు పాల్గొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి..నివాళులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 23, ప్రభాతవార్త** భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, మహనీయులు శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి (బలిదాన్ దివస్) సందర్భంగ ఆయన చిత్రపటానికి మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆదివారం భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, మహనీయులు శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని బలిదాన్ దివస్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఘనంగ నివాళులు అర్పించారు. శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ గొప్ప మహనీయులని, ఆయన ఆశయ సాధన కు కృషి చేస్తామని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎంపి రాజేందర్



శామీర్‌పేటలోని దర్గా ఉర్సు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర హాజ్ కమిటీ చైర్మన్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ సభ్యులు, ప్రముఖులు, నాయకులు

## ఘనంగా సయ్యద్ జలాలుద్దీన్ ముల్తానీ బాబా ఉర్సు

**శామీర్‌పేట, జూన్ 23, ప్రభాతవార్త**

శామీర్‌పేటలోని సయ్యద్ జలాలుద్దీన్ ముల్తానీ బాబ దర్గా ఉర్సు ఉత్సవం, దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు అత్యంత వైభవంగ ఘనంగ జరిగింది. శామీర్‌పేట దర్గా ఉర్సు ఉత్సవాన్ని పురస్కరించుకుని సయ్యద్ జలాలుద్దీన్ ముల్తానీ బాబ దర్గాలో ప్రముఖులతో కలిసి ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉర్సును పురస్కరించుకుని విద్యుత్ దీపాలతో దర్గాను అలంకరించారు. ప్రతి ఏటా ఈ ఉర్సు కులమతాలకు అతీతంగ నిర్వహిస్తూ సోదర భావంతో అందరు పాల్గొని బాబా ఆశీస్సులు ప్రజలు పొందటం జరుగుతుంది. శనివారం రాత్రి ఉర్సును ఊరేగింపుగ నిర్వహించి ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లీంలతో పాటు హిందువులు కూడ పలువురు సోదరభావంతో పాల్గొనటం జరిగింది. ఈ సందర్భంగ జరిగిన ఉర్సును పురస్కరించుకుని దర్గాలో జరిగిన ప్రార్థన కార్యక్రమంలో రాష్ట్ర హాజ్ కమిటీ చైర్మన్ ఖుస్రో పాష బియాబాని, రాష్ట్ర హాజ్‌కమిటీ మెంబర్ ఎండి ముజీబుద్దీన్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అజ్మతుల్లా, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎండి ఉస్మాన్, డిసిసి అధ్యక్షులు ఎస్.హరివర్ధన్‌రెడ్డిలు పలువురు పాల్గొని బాబాకు చాదర్‌ను సమర్పించారు. దీనిలో పాల్గొన్న వారిని, ప్రముఖులను ముస్లీం నాయకులు సన్మానించి సత్కరించారు. ఈ ఉర్సును పురస్కరించుకుని నగరంలోని పలు ప్రాంతాల నుంచి కూడ శామీర్‌పేట దర్గాకు ముస్లీంలు భక్తులు విచ్చేసి పాల్గొన్నారు. వీరితో పాటు నాయకులు హాజ్‌కమిటీ మెంబర్ ఎండి ముజీబుద్దీన్, సీనియర్ ఉద్యమనాయకులు ఎండి అప్జల్‌ఖాన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎండి షఫీయుద్దీన్, దర్గాను సకల సౌకర్యాలతో నిర్మాణం చేసిన దాత మమ్మద్ అప్జల్, జామా మజీద్ సదర్ మమ్మద్ యూసుఫ్, సమీయుద్దీన్, చాంద్‌పాష, ఎండి ఇర్ఫాన్, మహబూబ్ జానీ, ఎండి ఇలియాస్, నజాం, గ్రామ మాజీ సర్పంచు బి.కిషోర్‌యాదవ్, ఎంపిటిసి డప్పు సాయి బాబు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎం.మహేందర్‌యాదవ్, నాయకులు ఎండి నిసార్ ఆహ్మద్‌ఖాన్, ఇమ్తియాజ్ అహ్మద్, గౌస్‌బాబ, బాబా, నాసర్ అలీ, అప్జల్, ఎండి ఫారూఖ్, అజీమ్, హజ్మత్, కె.వెంకటేశ, వి.నర్సింహ్మారెడ్డి, ఉబేద్, ఖదీర్, అంజనేయులు, ఎస్.బాల్‌రాజ్, సునీల్‌రెడ్డి, ఆనంద్‌గౌడ్, బాల్‌రామ్, బి.వెంకటేశ, మల్లేశ్, యాదగిరి, రాందాస్, మహేందర్, తదితరులు పలువురు పాల్గొన్నారు.

## రైతన్నలకు.. రేవంతన్న అండ..

**- రూ.2లక్షల రుణమాఫీ హర్షించదగ్గ విషయం**
**- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితరులు.

**షాద్‌నగర్, జూన్ 23, (ప్రభాతవార్త) :** అరుగాలం కష్టం చేసే రైతన్నలకు అండగా ఉంటానన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏకకాలంలో రూ.2లక్షల రైతు రుణమాఫీ చేస్తూ తన మాటను నిలబెట్టుకుంటున్నారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆనందం వ్యక్తం చేశారు. ఆదివారం షాద్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించిన రుణమాఫీ రైతన్నల్లో ఆనందం నింపిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత కేసీఆర్ పాలనలో రైతులు పడ్డ కష్టాలను కళ్ళారా చూసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారం వారి గుండెల్లో ఉన్న భారాన్ని దూరం చేశారని ఆయన కొనియాడారు. పంటలు పండక, గిట్టుబాటు ధర లభించక అల్లాడుతున్న రైతన్నలకు రుణమాఫీ నిర్ణయం ఒక సంచలనాత్మక నిర్ణయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నలకు అండగా నిలిచే ప్రభుత్వమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి రుజువు చేశారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 39వేల మంది రైతులకు సుమారు 31 వేల కోట్లతో రుణమాఫీ చేయడం ఆషామాశి విషయం కాదని ఆయన వ్యక్తం చేశారు. గతంలో యూపీఏ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏకకాలంలో 72 వేల కోట్ల రుణమాఫీ చేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రగల్భాలు పలికి తీర వారికి మొండి చేయి చూపించారని ఆయన ఎద్దేవా చేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో కేవలం 13వేల కోట్ల రుణమాఫీ మాత్రమే చేసిందని ఆయన గుర్తు చేశారు. పాలమూరు రైతు బిడ్డగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతన్నలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా షాద్‌నగర్ నియోజకవర్గం తరుపున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిజేస్తున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సీనియర్ నాయకులు బాబర్‌ఖాన్, ఎం.డి.ఇబ్రహీం, కేశంపేట మండల సీనియర్ నాయకులు సురేష్‌రెడ్డి, సయ్యద్ ఖదీర్, ముబారక్, సీతారాం, లింగారెడ్డిగూడెం అశోక్ తదితరులు పాల్గొన్నారు.


# ఉందామా? పోదామా!

**◆ ఐదుగురు బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేల్లో అంతర్మధనం**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, జూన్ 23 ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా పరిధిలోని పలు నియోజకవర్గాల్లో బీఆర్‌ఎస్ పార్టీలో ఒక వెలుగు వెలిగిన పార్టీ ఎమ్మెల్యేలు గత కొన్ని మాసాలుగా పార్టీ మారుతారనే ప్రచారం జోరు గా జరుగుతున్న అలాంటిది ఏమి లేదని బీఆర్‌ఎస్ ఎమ్మె ల్యేలు ఎక్కడివారు అక్కడే ఖండిస్తూ పత్రిక ప్రకటనలు చేస్తున్న పార్టీ క్యాడర్‌తో పాటు వారిని నమ్ముకున్న అను చర వర్గం మాత్రం ఎప్పుడు ఏం జరుగుతుందో కూడా అం తుబట్టడం లేదనే ప్రచారం కొనసాగుతుంది.

రాష్ట్ర రాజధాని శివారు ప్రాంతాలు అయినా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో అత్యధికశాతం మంది బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు గెలుపొందారు. గెలుపొందిన ఎమ్మెల్యేల్లో ఒకరిద్దరూ మినహా మిగితా వారంతా కాంగ్రెస్‌పార్టీలో చేరుతున్నారనే ప్రచారం జోరుగా జరిగింది. అనేక మంది బీఆర్‌ఎస్ ఎమ్మె ల్యేలు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలవడంతో కాం గ్రెస్ తీర్థం పుచ్చుకుంటున్నారే ప్రచారం జోరందుకోవడం, వెనువెంటనే తాము కాంగ్రెస్‌లోకి వెళ్లడం లేదని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు సంజాయిషి ఇచ్చుకోవడం వంటి సంఘటనలు రంగారెడ్డి జిల్లాలో జరిగినప్పటికి ఇదంతా కూడా పార్లమెంట్ ఎన్నికలకు ముందే జరిగిన ఎపిసోడ్ అయినప్పటికి ఈ మధ్య జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్ల, మల్కాజిగిరి పార్లమెంట్ స్థానాల్లో బీఆర్‌ఎస్ గ్రాఫ్ అను కున్నంతా స్థాయిలో లేకపోవడంతో మళ్లీ గత రెండు వారాలుగా బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారుతారనే ప్రచా రం జోరందుకుంది. జిల్లాలోని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాద య్య, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిలు పార్టీ మారు తారనే ఊహాగణాలు జోరందుకున్నాయి. స్వయాన బీఆర్ ఎస్ ఎమ్మెల్యేల అనుచరులే ఈ ప్రచారానికి కొంత మంది తెరలేపుతున్నారు. ఈ 5 మంది ఎమ్మెల్యేలు గతం లో పలు పార్టీల్లో పదవులు అనుభవించి బీఆర్‌ఎస్ పార్టీలో కి చేరిన విషయం అందరికి విధితమే. ఇక కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘ కాలంగా పని చేసిన వ్యక్తి సబితా ఇంద్రారెడ్డి శాసన సభ ఎన్నికల అనంతరం కాంగ్రెస్‌లోకి వస్తారనే ప్రచారం కొనసాగింది. అయితే అలాంటిది ఏమిలేదని కొన్నాళ్ల తర్వాత సబితా ఇంద్రారెడ్డి స్వయంగా ఖండించారు. సబితా ఇంద్రారెడ్డితో పాటు ఆమె కుమారుడు కార్తీక్ రెడ్డి ప్రత్యేకం గా ఎలాక్ట్రానిక్ మీడియాతో మాట్లాడి తాము బీఆర్‌ఎస్‌లోనే ఉంటున్నామని ఖరాఖండిగా పార్టీ శ్రేణులకు, అనుచరులకు సంకేతాలు ఇచ్చారు. వెనువెంటనే తన నియోజకవర్గంలో పార్టీ క్యాడర్‌ను కాపాడే పనిలో సభలు, సమా వేశాలు నిర్వహిస్తూ వస్తున్నారు. మీడియా సమావేశాల్లో కూడా రాష్ట్ర ప్రభుత్వం విధానాలను వ్యతిరేకిస్తూ ప్రకటనలు కూడా చేస్తున్నప్పటికి ఆమె బీఆర్‌ఎస్‌లో కొనసాగుతారా... లేక బిజెపిలోకి వెళ్తారా అనే సందేహాలు కూడా ఈ మధ్య కాలంలో వస్తు న్నాయి. ఏది ఏమైనప్ప టికి సబితాఇంద్రారెడ్డి రాజకీ యంగా ఎప్పుడు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారాలో కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్ పార్టీలోకి వెళ్లినప్పటి విషయాన్ని అనుచరులు గుర్తుచేసు కుంటున్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య కూడా గతంలో కాంగ్రెస్‌లో కొనసాగిన వ్యక్తి. గతంలో కాంగ్రెస్‌లో గెలిచి బీఆర్‌ఎస్ పార్టీలోకి వచ్చారు. ఎమ్మెల్యే యాదయ్య, టిడిపిలో ఎమ్మెల్యేగా గెలిచిన బీఆర్ ఎస్‌లోకి వెళ్లిన ప్రకాష్‌గౌడ్ వీళ్లు ఇద్దరూ కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గుచూపు తున్నారనే ప్రజల్లోంచి గుసుగసలు వినిపిస్తున్నాయి. ఎల్బీనగర్ సుధీర్‌రెడ్డి, శేరిలింగంపల్లి గాంధీ ఈ అడు గులు కాంగ్రెస్ పార్టీ వైపు ఆ.... బిజెపి.. వైపు.. ఆ.. లేదా బీఆర్‌ఎస్ పార్టీలోనే ఉంటారా అనే సందిగ్దత కొనసా గుతుంది. ఈ ఐదు మంది ఎమ్మెల్యేల్లో బీఆర్‌ఎస్ ఉండేదెవ రూ... పోయే దెవరూ అనే గుసగుసలు వెలుబడు తున్నప్పటికి పార్టీ క్యాడర్‌లో మాత్రం కొంతమంది ప్రతిపక్షం లోనే ఉందామని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నప్పటికి, మరి కొంతమంది అభివృద్ధి జపంతో స్వంతగూటికి వెళ్తేనే బాగుంటుందని సమాచారం.

ఏదిఏమైనప్పటికిరి మరో రెండు, మూడు మాసాల్లో జిల్లా రాజకీయాల్లో భారీగా సమీ కరణలు చోటుచేసుకుంటాయనే ప్రచారం కొనసాగుతుంది.





# దశాబ్దాలక్రితం కొన్నాం..ఇపుడు మాదంటూ పొట్టకొడుతున్నారు..


**తెలంగాణ రెవెన్యూ మంత్రి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గారు మా గ్రామాన్ని రక్షించండి అంటూ మొయినాబాద్ మండలంలోని ఎన్కేపల్లి గ్రామానికి చెందిన 50 కుటుంబాల బతుకులు చిదరమవుతున్నాయంటూ అధికారుల చుట్టూ తిరుగుతున్న ఇప్పటివరకు సమస్య తీరలేదంటూ గోడును వెళ్లబోసుకుంటున్నారు. దరణి వ్యవస్థ వచ్చి మా బ్రతుకుల్లో నిప్పులు పోసి మా జీవితాలను అసగస్తం చేస్తుందని బ్రతుకు లేక మాకు చావే దిక్కుల మారిందని ఆరణ్య గోచారంటా మారిన వాళ్ల బ్రతుకుల గోస ఒక్కసారి అధికారులు వచ్చి తొంగి చూడాలని గ్రామస్తులు విన్నవిస్తున్నారు.**



ఎంకేపల్లి గ్రామం

**మొయినాబాద్, జూన్ 23, ప్రభాతవార్త :** వివరాల్లోకి వెళితే మొయినాబాద్ మండలంలోని ఎంకేపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 194 మరియు 196లో గల పట్టాభూమిని 1983లో బోవంతుల లెక్క 1500నుంచి 1800 రూపాయల లెక్క అమ్మితే అదే గ్రామానికి చెందినటువంటి చిట్టి మళ్లీ చంద్రారెడ్డి పుల్లారెడ్డి 36 గుంటల 1 ఎకరం 6గుంటల వారి పట్టా భూమిని నలభై ఏళ్లక్రితం ఇళ్ల స్థలాలుగా మార్చి వాటిని అమ్మడానికి పెడితే 40 ఏళ్ల క్రితం ఎవరి స్థోమత తగ్గట్లువారు 125 గజాలు మరియు 280 గజాల వరకు బోవంతుల లెక్క 50 కుటుంబాల సభ్యులు అదే గ్రామస్తులు కొనుగోలు చేశారు. వాటి పూర్తి గా బాండ్ పేపర్లపై భవిష్యత్తులో మాకు ఎలాంటి సంబంధం లేదని రాసిచ్చారు. ఇండ్ల మ్యాప్ కూడా వేసి ఇచ్చారు. 40 ఏళ్ల క్రితం ఇళ్లస్థలాలను కొని అక్కడే నివాసం ఏర్పాటు చేసుకుని ఉంటున్న 50 కుటుంబాలను పూర్తిగా అది ఎనకపల్లి గ్రామంలో మేమకమై గ్రామంతో కలిసి పోయింది. 4 ఏళ్ల నుంచి అక్కడున్న గ్రామస్తులకు గ్రామపంచాయతీ నుంచి రోడ్లు కరెంట్ వాటర్ ఫెసిలిటీస్ అన్ని ప్రభుత్వమే వారికి కేటాయించింది. అక్కడ నివాసం ఉంటున్న 50 కుటుంబాలను ఇప్పుడు ధరణి వ్యవస్థతో వాళ్ల బతుకుల్లో నిప్పులా మారాయి. 40 సంవత్సరాల తరువాత అమ్మిన వారియొక్క వారసులు వచ్చి ఈ భూమి మాది అంటూ బెదిరిం పులకు దిగి బరితెగంచి అక్కడున్నటువంటి ఇళ్లకు కంచెలు వేసి వారు నివసిస్తున్నటువంటి ఇళ్లపై సిసి కెమెరాలు పెట్టడ ఎంతవకు సమంజసమని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై పలుమార్లు అధికారులను విన్నవించుకున్నా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు దాఖలాలు లేవు. అంతేకాకుండా ఈ భూమి నాది ఇక్కడ నుంచి ఇళ్లు కాళీచేసి వెళ్లిపోకపోతే మీ ఇళ్లను కూల్చేస్తా. గ్రామపంచాయతీ వేసిన సిసి రోడ్లను సైతం కూల్చివేస్తామంటూ బెదిరింపులకు దిగి భయభ్రాంతులకు గురిచేస్తూంటే ఎవరికి చెప్పుకోవాలో తెలయక నిత్యం తహసీల్దార్ కార్యాలయం చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్నాం. బాధితులు మాట్లాడుతూ 1983 మరియు 1985 సంవత్సరాలలో కొనుగోలు చేసి కట్టుకున్న ఇళ్లపైకి దౌర్జన్యంగా వారి వారసులు కబ్జాకు యత్నిస్తుంటే గ్రామంలో కొంతమంది వారికి వత్తాసు పలుకుతున్నారు. ఇక్కడే 40 ఏళ్ల నుంచి వాసముంటున్న వారిని ఇష్టాను సారంగా బూతులు తిడుతూ కొట్టిన వారిని పట్టించుకునే నాధుడు లేక వారి గోడు ఎవరికి చెప్పుకోలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడున్నవారిపై దాడులు చేయడం ఏమిటని ప్రశ్నిస్తే ఎస్ఐ నర్సింగ్‌రావు మాపైనే కేసులు నమోదుచేసి బెదిరింపులకు పాల్పడుతున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాళ్ల వారసులు ఈ భూమిని అన్‌లైన్‌లో లేకపోతే వారు వారిపేరుమీదకు ఎక్కించుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలియగానే బాధితులు అంతా కలిసి తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశా రు. అక్కడ వ్యవసాయం భూమి లేదని 40ఏళ్ల క్రితం మాకు అమ్మినట్లు ఆధారాలు ఉన్నాయని 2012 నుంచి ఇప్పటివరకు గ్రామపంచాయతీకి ట్యాక్స్‌లు కడుతున్నామని ఈ భూమిని మాపేర్ల మీద పట్టాచేయాలని అప్పుడున్న తహసీల్దార్‌ను వేడుకున్న చేయలేదని బాధితులు వాపోతున్నారు. గ్రామస్తులను బెదిరింపులకు గురి చేస్తున్న వ్యక్తిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులు మాకు న్యాయం చేయాలని బాదితులు వేడుకుంటూన్నరు.

**ఎన్కేపల్లిలో 50 కుటుంబాలకు కబ్జారాయుళ్ల బెదిరింపులు**



అండర్ పాస్ రోడ్డును సందర్శించిన ఎమ్మెల్యే

## ప్రజలకు ఏ విధంగా సహకారం లేని అండర్‌పాస్ రోడ్డు

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**కొత్తూర్, జూన్ 23, ప్రభాతవార్త :** కొద్దిపాటి వర్షానికి స్విమ్మింగ్ పూల్ తలపిస్తున్న కొత్తూర్ అండర్‌పాస్‌ను స్థానిక నాయకులతో కలిసి సందర్శించిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. కొత్తూర్ పురపాలికలో నూతనంగా ఏర్పాటు చేసిన అండర్‌పాస్ రోడ్డు ప్రజలకు ఏ విధంగా ఉపయోగం లేకుండా అయిపోయింది. కొద్దిపాటి వర్షానికి అండర్‌పాస్ రోడ్డు పూర్తిగా వర్షం నీటితో నిండిపోయి చిన్నపాటి వాహనాలు వెళ్లకుండా ప్రమాదంగా మారింది. దీనికి తోడు ట్రాఫిక్ బైపాస్ రోడ్డులో అధిక ప్రమాదాలు జరుగుతున్నాయని కొత్తూర్ వై జంక్షన్ కొత్తూర్ వెంచర్ల బైపాస్ పూర్తిగా మూసివేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అండర్‌పాస్ రోడ్డును స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. వెంటనే పోలీస్ శాఖ వారితో మాట్లాడారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బైపాస్ రోడ్డులో బంద్ చేసి వై జంక్షన్, కొత్తూర్ వెంచర్ల బైపాస్‌రోడ్డులో వెళ్లకుండా ఏర్పాటు చేసిన కవచలను తొలగించాలని ఆదేశించారు. వెంటనే ఇన్స్పెక్టర్ నరసింహారావుపై అధికారుల సూచన మేరకు వెంటనే బంద్ చేసిన రోడ్డును తిరిగి ఓపెన్ చేయించారు. ఎమ్మెల్యే సంబంధిత నేషనల్ హైవే డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌తో మాట్లాడి భవిష్యత్‌లో ఇబ్బందులు తలెత్తకుండా పలు సూచనలు చేశారు. రైల్వే అండర్‌లో నీళ్లు చేరడం వలన కొత్తూర్ పట్టణానికి వచ్చే వారికి రాకపోకలు తగ్గడం మూలంగా మా వ్యాపారాలకు ఇబ్బందులు కలుగుతున్నాయని పట్టణానికి చెందిన వ్యాపరాస్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అలాగే అతి త్వరలో వై జంక్షన్ నుంచి వినాయక స్టీల్ ఫ్యాక్టరీ వరకు ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టాలని తెలిపారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి, జె.సుదర్శన్‌గౌడ్, వీరమోని దేవేందర్‌ముదిరాజ్, ఇందూరి శ్రీనివాస్, టి.రమేష్, గోవింద్‌నాయక్, హసన్, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## వర్షాలు కురువాలని వరదపాశం

**షాబాద్, జూన్ 23, ప్రభాతవార్త :** మృగశిర కార్తీ వెళ్లి ఆరుద్రా కార్తీ వచ్చిన కూడా వర్షాలు పడకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఆదివారం మండల పరిధిలోని ముద్దెంగూడ గ్రామస్థులు శ్రీమల్లన్న దేవాలయం ప్రాంగణంలో వరదపాశం పోసి అందరు తిన్నారు. ఈసందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ.... దుక్కులు దున్ని విత్తనాలు నాటి వర్షం కోసం ఎదురుచూస్తున్నామని, వర్షాలు సకాలంలో పడి పంట అభివృద్ధి చెందాలని ఆ వరుణదేవుడిని వేడుకుటున్నామన్నారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నిరుద్యోగ నిర్మూలనకు సర్కారు కట్టుబడి ఉంది

## అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** నిరుద్యోగ నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని నర్సింగ్ ఫంక్షన్ హాల్లో యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా నిర్వహించారు. ముందుగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పి.సునీతారెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి లతో కలిసి శాసన సభాపతి జ్యోతి ప్రజ్వలన చేసి జాబ్ మేళా ప్రారంభించారు. ఈ మెగా జాబ్ మేళాలో 70 కంపెనీలలో 5000 ఉద్యోగాలకు 18 నుంచి 35 సంవత్సరాల వయసు గల చదువురాని నిరుద్యోగుల నుంచి మొదలుకొని పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జాబ్ మేళాకు విచ్చేసిన అభ్యర్థులను ఉద్దేశించి సభాపతి మాట్లాడుతూ, నిరుద్యోగ యువత కు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా మెగా జాబ్ మేళాను నిర్వహించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన అతి తక్కువ కాలంలోనే 30 వేల ఉద్యోగాలు కల్పించడం జరిగిందని, ఇంకా 1.70 లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం తగు చర్యలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. యువతలో వ్యక్తిగత నైపుణ్యతలో శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధితో వృద్ధిలోకి వచ్చే విధంగా ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఆయన అన్నారు. కొడంగల్ నియోజకవర్గం లో కడ (కొడంగల్ ప్రాంత అభివృద్ధి సంస్థ) ద్వారా పరిశ్రమలు నెలకొల్పి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేలా ముమ్మర చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన పనులు చేయడంతో పాటు, 5 సంవత్సరాల్లో నిరుద్యోగ సమస్యను తీరుస్తామని తెలిపారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పి.సునీతా రెడ్డి మాట్లా డుతూ, జిల్లాలోని నిరుద్యోగ యువతకు మెగా జాబ్ మేళా ఎంతగానో దోహదపడుతుందన్నారు.

దేశానికి యువకులు వెన్నెముక లాంటి వారని, ఉద్యోగాలు లేవని చింతించకుం డా వ్యవసాయ రంగాల్లో కూడా రాణించాలని ఆమె సూచిం చారు. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, యువత విద్యతోపాటు తమలోని ప్రతిభను మెరుగుపరచు కోవాల న్నారు. మెగా జాబ్ మేళాలో వచ్చిన ఉద్యోగంలో చేరాలని, తమ గౌరవానికి, ప్రతిష్టకు ఇది మంచి అవకాశం అని ఆయ న అన్నారు. యువత ఉద్యోగాలను పొంది తమ కుటుంబాలకు భరోసాగా ఉండాలని ఆయన తెలిపారు. అనంతరం మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల, ఎంపీపీ చంద్ర కళ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుధాకర్‌రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, అడిషనల్ ఎస్పీ రవీందర్‌రెడ్డి, టీజీ స్టెప్ మేనేజర్ వేణుగోపాల్‌రావు, జెడ్పి సీఈవో సుదీర్, డివైఎస్ఓ హనుమంతరావు, వివిధ కంపనీల ప్రతినిధులు పాల్గొన్నారు.





మెగా జాబ్ మేళాలో మాట్లాడుతున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్



అభినందిస్తున్న వైవి గౌడ్

## జెల్ల భారత్‌ను అభినందిచిన వైవిగౌడ్

**మాడ్గుల,జూన్23,ప్రభాతవార్త:** మాడ్గుల మండలంలోని సుద్దపల్లి గ్రామానికి చెందిన జెల్ల భారత్‌ను కాంగ్రెస్‌పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, సుద్దపల్లి మాజీ సర్పంచ్ యాచారం వెంకటేశ్వర్లుగౌడ్,బిసి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు సూరిగి దుర్గయ్యగౌడ్‌లు ఆదివారం శాలువలతో సత్కరించి ఈభినందించారు.భారత్ ఇటీవల విడుదలైన ఐసెట్ ఫలితా లలో రాష్ట్రంలో రెండో స్థానం సాధించడం అభినందనీయం అన్నారు. మారుమూల సుద్దపల్లి గ్రామంలో పుట్టి వ్యవసాయకూలీగా పనిచేసు కునే తల్లిదండ్రులు ఉన్నత చదువుల కోసం తమ కుమారుడు భారత్‌ను హైదరాబాద్‌లో ఓప్రైవేట్ కళాశాలలో చదువుతు ఐసెట్ పరీక్షలు రాష్ట్రం లోనే రెండవ స్థానం సాధించారు.దీంతో ఆదివారం నాయకులు భార త్‌ను, తండ్రి యాదయ్యను అభినందించి సత్కరించారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో మంచి ఉన్నత స్థాయికి రావాలని కోరారు.విద్యార్థులు భారత్‌ను అదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోనేటిపురం మాజీ సర్పంచ్ వెంకటేశ్వరావు,జెల్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

**కొత్తూర్, జూన్ 23, ప్రభాతవార్త :** జన సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆదివారం కొత్తూర్ మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో కొత్తూర్ బీజేపీ మండల అధ్యక్షులు మంగలి రమేష్ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ తన జీవితాన్ని భారత దేశం ఐక్యత కోసం, భారతదేశం ప్రగతి కోసం అంకితం చేశారన్నారు. ఆయన తనను తాను ఒక అసాధారణమైన విద్యగా, మేధావిగా మలు చుకున్నారన్నారు. శ్యాం ప్రసాద్‌ముఖర్జీ 370అర్టికల్ రద్దుపైన ఎన్నో ఉద్యమాలు చేసి బలిదానమైన గొప్ప మహనుభావుడు ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడూరు. ఈకార్యక్రమంలో గణేష్, ప్రశాంత్, నవీన్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

### ఘట్‌కేసర్ రూరల్‌లో..



శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దీవస్ సందర్భంగా మొక్కలు నాటి నీళ్లుపోస్తున్న సుదర్శన్ రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, జూన్ 23, ప్రభాత వార్త:** శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం కాచవాని సింగారంలో జనసంఘ వ్యవస్థాపకులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బస్వరాజ్ గౌడ్ ఆధ్వర్యం లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ ముఖ్యఅతిథిగా పాల్గొని శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు ల్రపించారు. అనంతరం ఎంపీపీ స్థానిక నాయకులతో కలిసి మొక్కలు నాటి నీళ్లుపోశారు. శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆశయసాధన కొరకు కృషి చేయాలని అన్నారు. బూత్ అధ్యక్షుడు శంకర్ ముదిరాజ్, జితేందర్ గౌడ్, బస్వమమత, రాజేశ్, మల్లేశ్ యాదవ్, సాయిరాం, తేజసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్‌పల్లిలో కుక్కల స్వైరవిహారం

### పశువుల దూడలను కరిచి చంపుతున్న వైనం..

### ఆందోళనలో రైతులు.. ఆదుకోవాలని అధికారులకు మొర





కుక్కల దాడిలో మృతి చెందిన దూడలు

**తలకొండపల్లి, జూన్ 23, ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధి లోని మెదక్‌పల్లి గ్రామంలో కుక్కల బెడదలతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. గత కొన్ని రోజులుగా గ్రామంలోని పొలాల దగ్గర ఉన్న పశువుల దొడ్డి వద్ద పశువులు దూడలు ఉండడంతో వాటిని కుక్కలు కరిచి చంపుతున్నాయి. మండలంలోని అనేక గ్రామాలలో రైతులు అధికంగా ఉండడంతో వారంతా వ్యవసాయపై ఆధారంతో పాటు పశువులను పాల వ్యాపారం కోసం పెంచుకుంటున్నారు. ప్రతి రోజు వ్యవసాయ పనులతోపాటు పశువుల కొట్ట ఏర్పాటు చేసి అక్కడే పశువులను ఉంచడం జరుగుతుంది. ఇటీవల అనేక గ్రామాల్లో కుక్కల దాడికి గురై పెద్ద ఎత్తున పశువుల దూడలు మృతి చెందిన సంఘట నలు అనేకం జరిగాయి. మండల పరిధిలోని చంద్రధన పడకల్ రాంపూర్ గ్రామాల్లోనీ రైతులకు చెందిన పశువుల దూడలను కుక్కలు కరిచి చంపాయి. మండలంలోని కోళ్లఫారాల దగ్గర మృతి చెందిన కోళ్లను తిని రుచి మరిగిన కుక్కలు పశువుల దూడలపై పడి కరిచి నష్టానికి గురిచేస్తున్నట్లు పలువురు రైతులు తెలియజేస్తున్నారు. తాజాగా తలకొండపల్లి మండలం మెదక్‌పల్లి గ్రామంలో నేరాలపల్లి ప్రతాపరెడ్డి పొలం సమీపంలో గల పశువులపై కుక్కలు దాడిచేసి చం పేశాయి. పట్టేబాల్రరాజుకు చెందిన రెండు పశువు దూడలు సానముని వెంకటయ్యకు చెందిన దూడలను బక్కయ్యకు చెందిన దూడలనుసైతం కుక్కలు కరిచి చంపినట్లు పలువురు బాధితులు తెలియజేస్తున్నారు. లక్షల రూపాయలు ఖర్చు చేసి పశువులను కొనుగోలు చేసి పాడి పరిశ్ర మ వైపు మగ్గుతున్న రైతులు కుక్కల దాడిలతో తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని పలు రైతులు ఆదోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్ప టికైనా అధికారులు స్పందించి గ్రామాల్లోని కుక్కల బారీ నుంచి పసి దూడలను కాపాడేందుకు ప్రయత్నం చేసి రైతులను ఆదుకోవాలని వా రు కోరారు.

# రహదారి ఇలా.. వెళ్లేది ఎలా!

### మురుగు నీరు పారిన పట్టించుకోని వైనం

### గాడి తప్పిన ప్రత్యేక అధికారుల పాలన



పాత సిడితండా గ్రామపంచాయతీ గేటు ముందు డ్రైనేజీ మురుగు పారుతున్న దృశ్యం

**నందిగామ, జూన్ 23, ప్రభాతవార్త** పేరుగొప్ప ఊరు దిబ్బలా మారింది. నందిగామ మండల పరిస్థితి. గ్రామాల్లో సర్పంచుల పదవీకాలం ముగిసి ప్రత్యేక అధికారుల పాలన వచ్చిన ఏ ఊర్లో చూసిన ఎక్కడి సమస్యలు అక్కడే తిష్టవేశాయి. మండల పరిధిలో ఉన్న చాకలి దానిగుట్ట తాండాలోని పాత గ్రామపం చాయతీ కార్యాలయం గేటు ముందు డ్రైనేజీ ముగురు కాలు వ పైపులు లీకై దుర్గంధపూరిత మురుగునీరు రహదారిపై ప్రవహిస్తున్నా పట్టించుకునే దిక్కే కరువైందని గిరిజన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాత గ్రామ పంచాయతీలోనే పాఠశాల ఉండడంతో చిన్నారి బాలబాలికలు పాఠశాలకు వచ్చి పోవడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని పిల్లల తల్లిదండ్రులు వాపోతున్నారు. పాఠశాలకు పిల్లలను పంపితే ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని భయాందోళన చెందు తున్నారు. అంతేకా కుం డా కాలినడకన వచ్చిపోయే బాటసారులు ఎప్పుడు జారిపడతారో తెలియ ని అయోమస్థితి. మురుగునీరు పారడంతో ఆ దారిన వెళ్లాలంటే జనం వెన కంజ వేస్తున్నారు. ఇప్పిటికైనా గ్రామపంచాయతీ అధికారులు సత్వరమే స్పందించి లీకేజీ అవుతున్న మురుగునీటి పైపులను సరిచేయాలని కోరుతు న్నారు.



ఆమనగల్లులో జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు హుస్సేన్‌కు వినతిపత్రం అందజేస్తున్న గిరిజనులు

## జాతీయ ఎస్టీ కమీషన్‌కు గిరిజనుల ఫిర్యాదు

**ఆమనగల్లు, జూన్23, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండలంలోని నుచ్చుగుట్టతం డాకు చెందిన పలువురు గిరిజనులు బట్టర్‌ఫ్లైసిటీ వెంచర్‌పై జాతీయ ఎస్టీ కమీషన్‌కు ఫిర్యాదు చేశారు. ఆదివారం ఎస్టీ కమీషన్ సభ్యుడు జటావత్ హుస్సేన్‌నాయక్ ఆమనగల్లు మీదుగా వెళుతుండగా కలుసుకుని భూసమస్యపై తమకు న్యాయం చేయాలని కోరుతూ నేనావత్ బుజ్జి, నేనావత్ తర్య, నేనావత్ లచ్చులు కలిసి ఫిర్యాదు చేశారు. మాపట్టా భూమిలో మాకు సంబంధినంచిన మాకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా, ఎవ్వరూ లేని సమయంలో పొలంలోని షెడ్డు, టేకు చెట్లు, ఫామాయిల్ చెట్లు, కోళ్ళు, జొన్న మొక్కల పంటను సమీపంలోని బట్టర్‌ఫ్లై సిటీ వెంచర్ వారు అక్రమంగా దున్నించారని వారు ఫిర్యాదులో వివరించారు. వీరి ప్రవర్తన పట్ల గతంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోగా వారికి వత్తాసు పలుకుతూ వస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో చైర్మన్ రాంపాల్‌నాయక్, రవిరాథోడ్, నరేందర్‌నాయక్, బాలునాయక్, జైరాంనాయక్, నందురాథోడ్, రవీందర్, లచ్చు, గోపి తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఐక్యత సహాయం

**ఆమనగల్లు, జూన్23, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండలంలో ఆదివారం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ క్రియాశీలక నేత సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పర్యటించారు. మండల పరిధిలోని విఠాయిపల్లి గ్రామ సమీపంలోని ఆంజనేయస్వామి దేవాలయానికి రూ. 2లక్షలతో రూపాయలతో రంగులు వేయించి పనులు పూర్తి కావడంతో దేవాలయాన్ని సందర్శించి ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వహకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, సుంకిరెడ్డి వరప్రసాద్‌రెడ్డిని ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆకుతోటపల్లి గ్రామపంచాయతీ గౌరారం గ్రామంలో గతంలో పిడుగు పాటుకు పాడిఆవులను కోల్పోయిన బాధితుడు నిట్ట పర్వతాలు కుటుంబసభ్యులను కలుసుకుని పరామర్శించారు. ఆర్థిక సహాయం క్రింద రూ. 25వేలు అందజేసి ఓదార్చరు. ఆపదలో ఉన్న వారికి ఐక్యత ఫౌండేషన్ అండగా నిలబడుతుందని చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మండ్లి రాములు, అండేకర్ రాజశేఖర్, శ్రీరాములు, శ్రీనివాస్‌రెడ్డి, అశ్రఫ్, సాజీద్, కజీమ్, రామస్వామి, రమేశ్, కిరణ్‌కుమార్, వెంకటయ్య, వినోద్‌కుమార్‌రెడ్డి, తిరుపతయ్యగౌడ్, రాఘవేందర్, మల్లేశ్‌నాయక్, అభినవ్‌రెడ్డి, కొండల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## రోడ్ల అభివృద్ధికి రూ.16లక్షల జడ్పీ నిధులు



**ఆమనగల్లు, జూన్23, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండలంలోని వివిధ గ్రామాలల్లో అభివృద్ధి కొరకు జిల్లా పరిషత్ నిధులు కేటాయించింది. ఆదివారం జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనితారెడ్డి చేతుల మీదుగా స్థానిక జడ్పీటీసీ అనురాధపత్యానాయక్ రూ. 16లక్షల నిధుల ప్రొసీడింగ్ పత్రాలను అందుకున్నారు. పులిగోనిపల్లితండా, సీతారాంనగర్‌తండా, మేడిగడ్డతండా ఒక్కొక పంచాయతీకి రూ.5లక్షల సీసీ నిర్మాణం, రాంనుంతలపెద్దతండాకు రూ.4లక్షల సీసీ రోడ్డు, కేశ్యతండా, శంకర్‌కొండతండాలకు రూ. 2లక్షలు చొప్పున మట్టిరోడ్డుకు నిధులు మంజూరయ్యాయి. ఈమేరకు జడ్పీ చైర్మన్ సహకారంతో మండలంలోని అన్ని గ్రామాలకు నిధులు కేటాయించి అభివృద్ధి పరిచామని వివరించారు. అవసరాలను గుర్తించి చైర్మన్ దృష్టికి తీసుకువెళ్ళిన వెంటనే సానుకూలంగా సహకరించినందును జడ్పీ చైర్మన్‌తీగల అనితరెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపినట్లు జడ్పీటీసీ అనురాధపత్యానాయక్ అన్నారు.

అవసరమైతే విద్యార్థుల భవిష్యత్తు గురించి

## జడ్పీటిసి పదవికి రాజీనామా చేస్తా : దశరథ్‌నాయక్

**కడ్తాల్,జూన్ 23 ప్రభాతవార్త :** 2024 విద్యా సంవత్సరం ప్రారంభమై 15 రోజులు అవుతున్న పూర్తిగా ప్రారంభానికి సిద్ధమైన కడ్తాల్ పట్టణ సమీపంలో ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాలను ఎందుకు ప్రారంభానికి నోచుకోలేపోతుందని సంబంధిత అధికారులను పత్రికి ముఖంగా అడిగారు. కోట్ల రూపాయలు వెచ్చించి విద్యార్థుల భవిష్యత్తు గురించి కడ్తాల్ మండలానికి కస్తూర్బా గాంధి పాఠశాలను మంజూరు చేయించి ఎన్ని ఆటంకాలు ఎదురైనా పనులను పూర్తి చేసి ఈ రోజు ప్రారంభానికి సిద్ధమైన పాఠశాలను ఎవరి కుటిల ఆలోచన, ప్రలోభాల వలన ఆపడానికి ప్రయత్నిస్తున్నారో మాకు అన్ని తెలుసని జడ్పీటిసి హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తానన్న మాటలు అన్ని నీటి మూటలుగానే మిగిలిపోయాయని నిరూపించుకుంటున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జడ్పీటిసి స్థాయి నుండి సర్పంచ్ స్థాయి వరకు మంత్రిని పిలిచిన వెంబడే వచ్చి కడ్తాల్ మండలంలో అనేక ప్రజా భవనాలకు శంకుస్థాపన చేయడం జరిగింది. మరి ఒక ఎమ్మెల్యే స్థాయిలో ఉండి మంత్రి సమయం ఇవ్వడం లేదని సాకులు చెబుతూ పాఠశాల ప్రారంభానికి సహకరించకుండా కాలయాపన చేయడం తగదని అసలు విద్యాశాఖకు మంత్రి లేనప్పుడు ఎవరు వచ్చి ప్రారంభిస్తారు దీనిని దృష్టిలో ఉంచుకుని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎంపి, సీనియర్ నాయకులు మల్లురవి ఉన్నారు. మూడుసార్లు ఎంపిగా, ఒకసారి ఎమ్మెల్యేగా పదవులు పొందిన జాతీయ స్థాయిలో మంచిపేరు ఉన్న నాయకులు మల్లురవితో ప్రారంభించవచ్చు కదా అని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి ఆరునెలల కావస్తున్నా విద్యకు వీరు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో విద్యా రంగానికి మంత్రి లేకపోవడం సిగ్గుచేటని తెలిపారు. ఒకవేళ పాఠశాల ప్రారంభానికి జడ్పీటిసి పదవి అడ్డంకి అయితే ప్రజలు ఇచ్చిన ఈ పదవి ప్రజల గురించి రాజీనామా చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నానని ప్రోటోకాల్ ఒకటే మీకు ఇబ్బందిగా మారితే విద్యార్థుల భవిష్యత్తు గురించి పదవికి రాజీనామా చేయడానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదని పత్రికా ముఖంగా తెలియజేయడం జరిగింది.వైస్ ఎంపిపి ఆనంద్, రైతు కో ఆర్డినేటర్ వీరయ్య, ఎంపిటిసి గోపాల్, సర్పంచ్‌లు లక్ష్మీన రసింహారెడ్డి, తులసి రామ్‌నాయక్, హరిచంద్‌నాయక్, శ్వేతాబునాథ్ భార తమ్మ, నర్సింహగౌడ్, భాగ్యమ్మ, జంగయ్య, యాదయ్య, సులోచన సాయిలు డైరెక్టర్ సేవ్యనాయక్, వెంకటయ్య, మాజీ ఉపసర్పంచ్‌లు శారదాపాండు, వినోద్, నరసింహ, మాజీ వార్డు సభ్యులు రామచంద్రయ్య, శ్రీనునాయక్, నరసింహ, శ్రీను నాయకులు మంగళ్‌పల్లి నరసింహ పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**పెద్దేముల్, జూన్ 23, ప్రభాతవార్త:** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని పెద్దేముల్ ఎస్ఐ గిరి అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ గిరి మాట్లాడుతూ ప్రస్తుతం వివిద వాట్సప్ గ్రూపులలో ఎస్‌బిఐ బ్యాంక్ రివార్డు అని, కిసాన్ యోజన పథకం కింద డబ్బులు వచ్చాయని అని ఒక లింక్ ఇస్తున్నారని అన్నారు. ఏపికే అనే ఆ లింకును మీరు ఎవరైన అప్లోడ్ గాని, లేదా ఓపేన్ చేసి చూసిన మీ ఫోన్ హ్యాక్ చేయబడుతుందని అన్నారు. అందువల్ల సైబర్ నేరస్థులు మీ బ్యాంకు అకౌంట్ నుంచి డబ్బులు కాజేయుటకు వీలుంటుందని అన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రతిఒక్కరు పూర్తిగా అవగాహన కలిగియుండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## కార్మికుల సమస్యల కోసం నిరంతరం పోరాటం



జెండాను ఆవిష్కరిస్తున్న పాలమాకుల జంగయ్య

**షాబాద్, జూన్ 23, ప్రభాతవార్త :** కార్మికుల సమస్యల కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాటం చేస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. ఆదివారం మండల పరిధిలో హైతాబాద్ పారిశ్రామికవాడలో ఏర్పాటు చేసిన ఏఐటీయూసీ నూతన జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మండలంలో చాలా పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయని వేలాదిగా కార్మికులు ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాల నుండి వస్తున్నారని వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఆ కార్మికులకు అండగా ఉండాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యాల దోపిడికి వ్యతిరేకంగా ఏఐటీయూసీ పోరాటాలు నిర్వహించాలని ఆయన సూచించారు.అంతరాష్ట్రాల నుండి వస్తున్న కార్మికులకు చట్టబద్ధంగా 50శాతం జీతాలు ఎక్కువ ఇవ్వాల్సి ఉన్న ఏ ఒక్క యాజమాన్యం అమలు చేయడం లేదన్నారు. కార్మికుల పొట్టలు కొట్టే పరిశ్రమ యాజమాన్యాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు పర్వతాలు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామస్వామి, కార్యదర్శి సత్యనారాయణ, షాబాద్ మండల కార్యదర్శి జంగయ్య, నాయకులు రఘురాం, మధు, మంజుల, రాములు, జహంగీర్ తదితరులు ఉన్నారు.

## కాంటినెంటల్ ఫాంహౌస్‌పై పోలీసుల దాడి

### -హుక్కా పరికరాలు స్వాధీనం..ఇద్దరు అరెస్ట్



పోలీసులు స్వాధీనం చేసుకున్న హుక్కా సామాగ్రీ

**ఘట్‌కేసర్, జూన్ 23, ప్రభాతవార్త:** ఫాంహౌస్‌లో అక్రమంగా హుక్కా నిర్వహించిన ఇద్దరిని అరెస్ట్ చేసి హుక్కా సామాగ్రి స్వాధీనం చేసుకున్నామని ఘట్‌కేసర్ సీఐ సైదులు తెలిపారు. ఘట్‌కేసర్ మండలం అవుషాపూర్‌లోని శ్రీచైతన్య కళాశాల సమీపంలోని 'ద కాంటినెంట్ ఫాంహౌస్‌లో కొందరు శబ్దాలతో న్యూసెన్స్ చేస్తున్నారని సమాచారం రావడంతో మల్కాజ్‌గిరి ఏసీపీ ఆదేశాల మేరకు ఘట్‌కేసర్ పోలీసులు దాడి చేసి తనిఖీలు నిర్వహించారు. హైదరాబాద్ బర్కత్‌పురకు చెందిన సౌరవ్‌గుప్త తన అమ్మ శశిగుప్త పేరుతో పుట్టినరోజు పార్టీ ఏర్పాటు చేసి బొంబాయిలో ఉండే శశిగుప్త సోదరులను ఆహ్వానించారు. ఈసందర్భంగా సౌరవ్‌గుప్త మద్యం సిట్టింగ్‌కు ఎక్సైజ్ శాఖ ను ంచి అనుమతి తీసుకొని అక్రమంగా హుక్కా కూడా ఏర్పాటు చేశారు. పోలీసులు తనిఖీ చేసి హుక్కా నిర్వహణకు వినియోగించిన పరికరాలను సీజ్ చేసి ఇద్దరిని అదుపులోకి తీసుకొని పోలీసు స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. హుక్కా పాట్స్ 14, హుక్కా పైపులు 14, హుక్కా ఫిల్టర్స్ 1 ప్యాకెట్ (30), కోల్ 1 ప్యాకెట్ (40) హీటర్ 1, హుక్కా ఫ్లేవర్స్ 6లను స్వాధీనం చేసుకున్నారు. ఈవ్యవహారంలో హైదరాబాద్‌కు చెందిన సౌరవ్‌గుప్త (36), నాగరాజు రాజ (28), మేనేజర్ సరోజ్, ఫాంహౌస్ యాజమాని అకాష్‌గుప్తలపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఘట్‌కేసర్ సీఐ సైదులు తెలిపారు.



మంత్రిని కలిసిన నాయకులు

## మంత్రి జూపల్లిని కలిసిన నాయకులు

**మాడ్గుల,జూన్23,ప్రభాతవార్త:** రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక శాఖ మంత్రిని మాడ్గుల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి అధ్యక్షతన మండల నాయకులు ఆదివా రం హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో పర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సంద ర్భంగా మాడ్గుల మండలంలోని విజయ డైయిరి పాల శీతలీకరణ కేంద్రం అబివృ ద్ధికి సహకరించాలని కొరినట్లు వారు తెలిపారు.పాడి రైతులకు రావలిసిన పెండిం గ్ బిల్లులను రైతులకు ఇప్పించవలసిందిగా మంత్రిని కోరినట్లు వారు తెలిపారు.

### కల్వకుర్తి ఎమ్మెల్యేను కలిసిన డైయిరి చెర్మెన్

మాడ్గుల విజయ డైయిరి చైర్మెన్‌గా నూతనంగా నియమించబడిన బొజ్జ సాయి రెడ్డి ఆదివారం కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారయణరెడ్డిని మర్యాదపూ ర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సాయిరెడ్డిని అభినందించి శుభాకాం క్షలు తెలిపారు.ఈ సందర్భంగా సాయిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తుందని పాడిరైతులకు,విజయ డైయిరికి తమ సహాయ సకారం అందించాలని కోరారు.

### విజయ డైయిరి చెర్మెన్‌గా బొజ్జ సాయిరెడ్డి

మాడ్గుల మండల విజయ డైయిరి చైర్మెన్‌గా కొల్కులపల్లి గ్రామానికి చెందిన బొజ్జ సాయిరెడ్డి ఎన్నికైయారు.గత ఎనిమిది సంవత్సరాలుగా పని చేసిన జెల్ల యాదయ్యగౌడ్ గత వారంరోజుల క్రితం రాజీనామా చేశారు.దీంతో ఖాళీ అయిన చైర్మెన్ మండల రైతులు నూతన చైర్మెన్ గా కొల్కులపల్లి పాల ఉత్పత్తి దారుల సహాకార సంఘం అధ్యక్షులుగా ఉన్న సాయిరెడ్డి ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి,జడ్పీటీసీ సభ్యులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డి,సూదిని కొండల్‌రెడ్డిశ్రీనివాస్‌రెడ్డి,జెల్ల రమేష్‌గౌడ్, తదిత రులు సాయిరెడ్డిని అభినందించారు.

## అనారోగ్య బాధితుడికి ఆర్థిక సహాయం



బాధితుడి కుటుంబానికి ఎల్‌వోసీనీ అందజేస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**బంట్వారం, జూన్ 23 (ప్రభాత వార్త):** బంట్వారం మండల కేంద్రానికి చెందిన కొండిగారి చంద్రయ్య ఆసుపత్రుల ఖర్చుల నిమిత్యం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ. 2,30,000 వేల రూపాయలు ఎల్‌వోసీనీ వారి కుటుంబ సభ్యులకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదివారం అందజేయడం జేశారు. బాదితుడు గత కోంత కాలంగా అనారోగ్యంతో బాద పడుతున్నాడు. వివిద ఆసుపత్రులకు చికిత్స కు వెళ్ళారు. ఆసుపత్రుల ఖర్చు స్థాయికి మించి భారమవడంతో, అర్థిక సహా యంకు దరఖాస్తు చేసుకోవడంతో ప్రభుత్వం ఈ నిధులను మంజూరు చేసింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోచారం వెం కటేశం, ఎంపీపీ షాదిపురం ప్రభాకర్, పోచారం యాదగిరి, నాయకులు సిద్ది రాములు, శ్రీనివాస్, మాజీ సర్పంచ్ నరసింహులు, తలారి వెంకటేశం, శంకర్ యాదవ్, రజనీకాంత్ తదితరులు ఉన్నారు.

## రాజ్యాంగంతోనే ప్రజాస్వామ్య విలువలు: చంద్రశేఖర్

### -చత్రపతి సాహుమహారాజ్ జయంతి



ఘట్‌కేసర్‌లో అంబేద్కర్‌కు నివాళులు అర్పించి భారత రాజ్యాంగ పీఠికపై ప్రమాణం చేస్తున్న చంద్రశేఖర్, అరుణ్‌కుమార్ తదితరులు

**ఘట్‌కేసర్, జూన్ 23, ప్రభాతవార్త:** అంబేద్కర్ రచించిన భారత రాజ్యంగంతోనే దేశంలో ప్రజాస్వామ్య విలువలు కాపాడుతున్నాయని ఉప్పల్ విభాగం విశ్వహిందూపరిషత్ ఉపాధ్యక్షులు పసులాది చంద్రశేఖర్ ముదిరాజ్ అన్నారు. ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 167వ వారం నిత్యపూలమాళ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఉప్పల్ విభాగ్ విశ్వహిందుపరిషత్ ఉపాధ్యక్షులు పసులాది చంద్రశేఖర్ అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు. పీబీఐ మేడ్చల్ జిల్లా కన్వీనర్ ఎం.అరుణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చంద్రశేఖర్ మాట్లాడుతూ అంబేద్కర్ మహానీయుడన్నారు. అంబేద్కర్ అన్ని వర్గాల నాయకుడు కాదని సబ్బండ వర్గాల నాయకుడని, అంబేద్కర్‌తోనే బడుగులకు రిజర్వేషన్లు సిద్దించాయని కొనియాడారు. ప్రజాస్వామ్య విలువలను పెంపొందించడంలో రాజ్యాంగ ం దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈసందర భ్ంగా భారత రాజ్యంగ పీఠికపై అందరు ప్రమాణం చేశారు. జూన్ 26న రిజర్వేషన్ల పితామహుడు చత్రపతి సాహు మహారాజ్ 150వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాళ వేసి సచిన్ మహారాజ్ జీవిత చరిత్రను తెలియజేశారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మేకల దాసు, ప్రధానకార్యదర్శి ఇరిటం శ్రీనివాస్, నాయకులు బండారు రాందాసు, మీసాల రాజేశ్‌కుమార్, మేకల నర్సింగ్‌రావు, పి.నర్సింగ్‌రావు, విజయ్, ఎం.నర్సింగ్, ఆర్.చంద్రశేఖర్, ప్రవీణ్, రిషి, మనోజ్, ఉదయ్, రఘు, నాగరాజు, చరణ్‌బాబు, సంతోష్‌కుమార్, రెడ్డి వినోద్‌కుమార్, సదానందం, వెంకటేశ్వరరావు, కృష్ణంరాజు, కళ్యాణ్, శ్రీనాథ్, భరత్, ప్రవీణ్, అఖిల్, సాయిచరణ్, రాజశేఖర్, యాకేష్, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి బస్సులో ప్రయాణించిన జిల్లా కలెక్టర్

**నర్సాపూర్ జూన్ 23. ప్రభాతవార్త :** మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ ఆదివారం ఆర్టీసి పల్లె వెలుగు బస్సులో ప్రయాణించి అందరిని అబ్బుర పరిచారు. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ మైద్రాబాద్‌కు వెళుతున్న క్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ తన కుటంభ సభ్యుల సమేతంగా మెదక్ పట్టణంలో ఆర్టీసి పల్లె వెలుగు బస్సులో ఎక్కడం జరిగింది.కాగా ఈ ఆర్టీసి బస్సులో సుమారు గంట పాటు ప్రయాణించిన జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ కుటుంభ సమేతంగా నర్సాపూర్‌ఆర్టీసి బస్టాండ్ లోసామాన్య పౌరునిగా మెదక్ నుండి ప్రయాణం చేసి నర్సాపూర్ నకు చేరుకున్నారు.అనంతరం ఆర్టీసి బస్సు దిగిన ఆయన తన స్వతంత వాహనంలో హైద్రాబాద్‌కు తరిలి వెళ్ళి పోయారు. ఈ విషయమన్ని తెలుసుకున్న స్థానిక విలేకరులు నర్సాపూర్ బస్టాండ్‌కు వచ్చి ఒక జిల్లా కు కలెక్టర్ ఆయినా రాహుల్‌రాజ్ ఆర్టీసి బస్సులో నుండి నర్సాపూర్ బస్టాండ్ లో దిగడాన్ని వారు తమ సెల్‌ఫోన్ లలో చిత్రీకరించారు.సామాన్య ప్రజల స్థితిగతులు ఏలా ఉంటాయో తెలుకునేందుకు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఒక సామాన్య పౌరునిగా ఆర్టీసి బస్సులో ప్రయాణించడం గమనార్హం. ఒక జిల్లా కు కలెక్టర యినా సామాన్య పౌరునిగా ఆర్టీసి బస్సులో ప్రయాణించడం పట్ల పలువురు జిల్లా కలెక్టర్‌రాహుల్‌రాజ్ పట్ల అబినందనలు కురిపించారు.

## మైనార్టీ కుటంబానికి ఆర్థిక సహాయం అందించిన జడ్పిటీసి

**నర్సాపూర్ జూన్ 23. ప్రభాతవార్త :** శివ్వంపేట మండలం దొంతి గ్రామం మైనార్టీ వర్గానికి చెందిన సాజిదా కూతురు సమీరా వివాహానికి ప్రముఖ సంఘ సేవకులు, శివ్వంపేట జడ్పిటీసి పబ్బ మహేశ్‌గుప్త తన వంతు సహాయంగా స్వంత నిదుల నుండి సుమారు 10 వేల రూపాయిల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది.ఈ మేరకు ఆ నిరుపేద మైనార్టీ కుటుంబీకులు తన కూతురు వివాహానికి ఆర్థిక సహాయం అందించి ఆదుకున్న ప్రముఖ సంఘ సేవకులు, శివ్వంపేట జడ్పిటీసి పబ్బ మహేశ్‌గుప్త కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో శివ్వంపేట బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు పిట్ల సత్యనారాయణ,గ్రామ కమిటీ అద్యక్షులు చాకలి సత్యనారాయణ, గంగం శ్రీనివాస్ శ్రీకాంత్‌రెడ్డి, కుమ్మరికృష్ణ, గౌస్ తదితరులు పాల్గొనప్నారు.

## చెరువు కట్ట పై నున్న గార్డెన్, మొక్కల పరిశీలన

**నర్సాపూర్ జూన్ 23. ప్రభాతవార్త :** నర్సాపూర్ పట్టణంలోని రాయరావు చెరువును సందరీకరణ చేసి ఒక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి కృఇ చేస్తానని నర్సాపూర్ మున్సిఫాలటీ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ అన్నారు. ఈ మేరకు ఆయన రాయరావు చెరువు కట్టపై నాటిన మొక్కలను పరిశీలించారు.చెరువును సుందరీకరణ చేయడంలో బాగంగా నాటిన మొక్కలకు సాసరింగ్, ట్రిమ్మింగ్,వీడింగ్ దగ్గరుండి చేయించడం జరిగింది, అంతేగాక చెరువు కట్ట మిద గల గార్డెన్ ను పరిశీలించి ఇక్కడ నాటిన మొక్కల పరిరక్షణ విషయమై సిబ్బందికి పలు సూచనలు సలహాలను ఇస్తు చెరువు కట్టను పూర్తిగా తిరిగి పరిశీలించారు..ఈ సందర్బంగా మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ మాట్లాడుతూ నర్సాపూర్ రాయరావు చెరవును సందరీకరణ చేసి ఒక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.

